


హైదరాబాద్ లో జరిగిన కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, జనవరి 10 (ప్రజాజ్యోతి):

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

కామారెడ్డి

శుక్రవారం 11 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

# కామారెడ్డి మున్సిపాలిటీలో..
# ఏం జరుగుతుంది?

## - ప్రభుత్వానికీ మచ్చ తెస్తున్న కామారెడ్డి మున్సిపాలిటీ

**కామారెడ్డి బ్యూరో, జనవరి 10 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మున్సిపాలిటీ చరిత్రలో ఎన్నడూ వినని పేరు అది. ఇప్పటివరకు ఎవరికి దక్కని పేరు కూడా.. .ఆ పేరే మిస్టర్ పర్సంటేజ్... కేవలం 8 నెలల్లోనే ఇంత గొప్ప పేరు సంపాదించుకున్న ఆ మహానుభావుడు ఎవరు..? ఆ గొప్ప వ్యక్తి గురించి ఆరా తీస్తున్న మున్సిపల్ ప్రజలు.. ఆ పేరే ఇప్పుడు ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మిస్టర్ పర్సంటేజ్ పేరుకు కామారెడ్డి మున్సిపాలిటీలో ఒక బ్రాండ్ ఇమేజ్ ఏర్పడిందంటే నమ్ముతారా.. నిజమేనండి. మీరు నమ్మాల్సిందే..!

కామారె డ్డి మున్సిపాలిటీలో పర్సంటేజ్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. ఇంత గొప్ప పేరు క్రియేట్ చేసిన ప్రజా జ్యోతి. పత్రికపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులకు రకరకాల పేర్లు వస్తుంటాయి. కానీ ఈ తరహా పేరు రాజకీయాల్లో ఎప్పుడు వినపడలేదని చర్చించుకుంటున్నారు. ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలని పట్టణ ప్రజలు తహతహలాడుతున్నారు. ఆ వ్యక్తి ఎవరై ఉంటారో అని ఇప్పటికే ఆరా తీయడం మొదలెట్టేశారు. ఏ క్షణాన్నైనా వ్యక్తిని కనిపెట్టేలా ఉన్నారని జోరుగా చర్చ సాగుతోంది. మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులున్నాయి. ఈ పరిధిలో ఉన్న కౌన్సిలర్లకు మాత్రమే ఈ మిస్టర్ పర్సెంటేజ్ గురించి తెలుసు. వారికి మాత్రమే తెలిసిన ఆ పేరు ఇప్పుడు జనాల్లోకి చొచ్చుకుపోయింది. దాంతో ఏమిటో ఈ వింత అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మున్సిపాలిటీకి వచ్చే ప్రతి ఒక్కరు ఎవరా మిస్టర్ పర్సంటేజ్ అని ఆరా తీస్తున్నారు. దాంతో ఏం చెప్పాలో



తెలియక మున్సిపల్ సిబ్బంది తప్పించుకుంటున్నారని ప్రచారం సాగుతోంది. సామెత ప్రకారం తాను ఒక నొప్పించక తప్పించుక తిరుగువాడు గదరా సమితి! తప్పించుకని, ఇతరులపై నిందలు మోపడం వారు బలి కావడం జరుగుతుందన్న భావన నెలకొంది. అసలు తప్పు చేసింది ఎవరు తప్పించుకో, తప్పించుకునేది ఎవరు, అధి కారులు ఎంక్వయిరీ చేసినామని మామ అనివి స్తూ ఉంటారని మున్సిపల్ ప్రజలు భావిస్తున్నారు?

### అక్రమంగా పొందిన ఎంబీబీఎస్
# అడ్మిషన్ రద్దు చేయాలి..?

**- యూత్ కాంగ్రెస్ మధుసూదన్ రెడ్డి**

**మాచారెడ్డి, జనవరి 10 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల వైస్ ఎంపీపీ కూతురుని నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ అడ్మిషన్స్ 2019-2020 మూడవ దశ కౌన్సెలింగ్ తర్వాత కాంపిటెంట్ అథారిటీ కోటా కేటాయింపుల క్రింద ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ద్వారా చేరడం జరిగింది. సర్టిఫికెట్ కి వారు అనర్హులు, వైస్ ఎంపీపీ తను ఎలక్షన్ అఫిడవిట్లో పొందుపరిచిన ఆస్తుల వివరాలు సుమారు 15 ఎకరాలు, రాజకీయ ప్రోద్బలంతో ఎకనామికల్ వీకర్ సెక్షన్ సర్టిఫికెట్ అప్పటి ఎంఆర్ఓ ఎటువంటి చరణ లేకుండా జారీ చేయడం జరిగింది. దీనిపై ఏసీబీ కీ పిర్యాదు చేయడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది, వెంటనే వీరిపై ప్రభుత్వం చేర్యలు తీస్కోవాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేసారు.




### త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి
# రూ.కోటి మంజూరు

**-దేవాదాయ శాఖ నుంచి మంజూరు చేయించిన ఎమ్మెల్యే**

**-ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల నాయకులు**

**నాగిరెడ్డి పేట్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** తాండూరు లోని అతి పురాతనమైన మహిమన్విత శైవ క్షేత్రమైన త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి ఫలితంగా దేవాదాయ శాఖ నుండి కోటి రూపాయలు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఎమ్మెల్యే పేరు



## విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలి

### -మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి



**నాగిరెడ్డి పేట్,జనవరి10(ప్రజాజ్యోతి):** పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్టాన్ ఫోర్డ్ ప్రైవేట్ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేకుండా పాఠాలు బోధించాలని పాఠాలతో పాటు నైతిక విలువలు నేర్పించాలి విద్యార్థులకు దండించకూడదని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు కథల రూపంలో పాఠాలు నేర్పించినట్లయితే విద్యార్థులు తొందరగా అవగాహన చేసుకుంటారని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మతపరమైన విషయాలు మాట్లాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుశీల్ కుమార్, నాగిరెడ్డి ఉపాధ్యాయుల బృందం ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు





**నాగిరెడ్డి పేట్,జనవరి10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని బంజారా గ్రామ శివారులో బోధన్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదుగా ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మసాన్ పల్లి గ్రామానికి చెందిన పెద్దఒంటరి శ్రీనివాస్ రెడ్డి బైక్‌పై గోపాల్ పెట్ నుంచి మాసాన్ పల్లి గ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్నా బైక్‌పై జానకంపల్లి గ్రామానికి చెందిన సొల్లు రాములు గ్రామస్థురాలైన తుమ్మ సమతా తీసుకోని వస్తుండగా ఎదురెదుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని వారిని 108 అంబులెన్సులో మెదక్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## సీతారాంపూర్ ప్రాథమికొన్నత పాఠశాల లో సంక్రాంతి ఉత్సవాలు..



**కామారెడ్డి బ్యూరో, జనవరి10 (ప్రజాజ్యోతి) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండ లం లోని సీతారా ంపూర్ ప్రాథమికొన్నత పాఠశాల లో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిం చారు. ఈస ందర్భ ంగా విద్యార్థు లకు ముగ్గుల పోటీ మరియు బాలురకు గాలిపటాల పోటీ నిర్వహించారు. తర్వాత ముగ్గుల పోటీలలో మంచిగా ఆకర్శించిన ముగ్గులకు గాను మొదటి బహుమతి సిందూజ, రెండవ బహుమతి కస్తూరి మూడవ బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. దత్తాద్రి అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, శ్రీనివాసులు శర్మ, జ్యోతి, రామరాజు, సుమలత లు పాల్గొన్నారు.

# 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికలో వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్..

**కామారెడ్డి బ్యూరో,జనవరి 10 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున మహాత్మా గాంధీ తెలంగాణ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆడిట్లో భాగముగా దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఈ సమావేశంలో పాల్గొని డిప్యూటీ అసిస్టెంట్ పి.డి కి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి పాఠశాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో, జూనియర్ కళాశాలలోమరియు ప్రభుత్వ ఆసుపత్రులలో రెసిడెన్షియన్ పాఠశాల జూనియర్ కళాశాలలో ఒక ఉపాధి హామీ పథకం ద్వారా నెలకు ఒకసారి ప్రతి పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని వినతి పత్రంలో తెలియజేశారు. దీనిని జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులు అమలు చేయించే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ ల కోరుత ఉన్నందువలన విద్యార్థి, విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇబ్బంది ఉండకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పాల ఉత్పత్తిదారుల కమిటీ మెంబర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సిబ్బందికి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు



**కామారెడ్డి బ్యూరో, జనవరి 10 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో బోధనా మరియు బోధనేతర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమార్ గారు మాట్లాడుతూ నేటి యువత ముగ్గుల వైపు ఆసక్తి చూపడం లేదని రంగవల్లికల కళలు అంతరించిపోకుండా కాపాడుకోవాలని మన సంస్కృతి సంప్రదాయాలను వారసత్వంగా అందజేయాలని తెలియజేశారు ఈ పోటీలో ప్రథమ (ఏ శ్రీలత )ద్వితీయ ( శ్రీవల్లి) తృతీయ (బి శ్రీలత) కన్సోలేషన్ (రాణి) బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే కిష్టయ్య, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ బి. శ్రీవల్లి, , పరీక్షలు అదనపు నియంత్రణ అధికారి మానస, రాజశ్రీ శారద, శ్రీలత, స్వాతి, శ్రీలత, గౌతమి, సత్య శ్రీ ,కవిత వనజా, రూపా ,రాణి తదితరులు పాల్గొన్నారు.



# త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.కోటి మంజూరు

**-దేవాదాయ శాఖ నుంచి మంజూరు చేయించిన ఎమ్మెల్యే**

**-ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల నాయకులు**



**నాగిరెడ్డి పేట్,జనవరి10(ప్రజాజ్యోతి):** తాండూరు లోని అతి పురాతనమైన మహిమన్విత శైవ క్షేత్రమైన త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి ఫలితంగా దేవాదాయ శాఖ నుండి కోటి రూపాయలు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా ఈ కార్యక్రమానికి మండల నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ నాగిరెడ్డి పేట్ మండలంలో ఇంతటి విశిష్టత కలిగిన దేవాలయాన్ని కాపాడాలనే ఉద్దేశంతో గతంలో ఇచ్చిన మాట ప్రకారం దేవాలయ అభివృద్ధి కట్టుబడి దేవాదాయ శాఖ తరఫున రూ.కోటి రూపాయలనిధులు మంజూరు చేయించి ఆ పరమశివునిపై తనకున్న ప్రేమను చాటుకున్నారని ఆ పరమశివుడు చల్లగా దీవించాలని అదేవిధంగా మరింత ఉన్నత స్థాయిలో ఆలయ అభివృద్ధికి సహకరించే విధంగా ఉన్నత పదవులు ప్రసాదించాలని ఆ స్వామివారిని కోరినట్లు తెలిపారు. త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధికి పనులకు రూ.కోటి నిధులు మంజూరు చేయడంపై మండల నాయకులు,ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**నాగిరెడ్డి పేట్,జనవరి 10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శుక్రవారం పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు,గాలిపటాల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి ఉత్తమ రంగోలి, గాలిపటాలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల కలయికే సంక్రాంతి అని మన సంప్రదాయాలకతీతంగా పండగలు జరుపుకుంటే అందులో ఆనందమే వేరు అని పండగల విశిష్టత సాంప్రదాయాలు సంస్కృతి గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించడం కోసమే ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ముగ్గుల పోటీలు,గాలిపటాలు ఎగరవేయడంలో వారి యొక్క ఆనందాలు మాటల్లో చెప్పలేని విధంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ



**కామారెడ్డి బ్యూరో, జనవరి 10 (ప్రజా జ్యోతి)**పద్మశాలి సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో జిల్లా పద్మశాలి సంఘం తరఫున తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ సిరిగాద లక్ష్మీనరసింహులు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించరు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, కోశాధికారి సబ్బని ధర్మపురి, గౌరవ అధ్యక్షులు షేర్ల రాములు ప్రతినిధులు భీమ్సాని నరసయ్య అడ్వకేట్ నాగభూషణం, లీగల్ అడ్వైజర్, భోగ వెంకటనారాయణ సెక్రటరీ, మహిళా ఉపాధ్యక్షురాలు గుజ్జ రాజమణి, జాయింట్ సెక్రెటరీ సిరిసిల్ల భారతి, జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యవర్గ సభ్యులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దోమకొండ లో 15వ సామాజిక తనిఖీ


## - 2023 సంవత్సరంలో మరణించిన వ్యక్తికి ఉపాధి హామీ కూలికి డబ్బులు..



**దోమకొండ, జనవరి 10 (ప్రజాజ్యోతి)**2023 సంవత్సరంలో మరణించిన వ్యక్తికి ఉపాధి హామీ కూలికి డబ్బులు బ్యాంకులో జమ అయ్యాయి. దీంతో ఆడిట్ అధికారులు కంగుతిన్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో15 వమహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, 15 వ సామాజిక ప్రజావేదిక నిర్వహించారు. గ్రామాల్లో అవకతవతలు జరిగినట్లు అధికారులు తెలిపారు. మరణించిన వ్యక్తికి ఉపాధి కూలీ డబ్బులు పడడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మొక్కలకు నీరు పోయకుండానే బిల్లులు చెల్లించడం పై సంబంధితఅధికారికి షోకాజ్ నోటీస్, మేమో జారీ చేసినట్లు అసిస్టెంట్ డి ఆర్ డి ఏ పిడి వామన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లు ప్రవీణ్ కుమార్, చిన్నారెడ్డి, ఏ పీ ఓ రజిని, ఎస్ టి ఎం ఈ వేణు, ఎస్ ఆర్ పి మహేష్, డి ఆర్ పి శివకృష్ణ, ఇద్దరు టీఏలు, 14 మంది వీఆర్పీలు, 8 మంది ఎఫ్ ఏ లు, సంబంధింత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాలు, గణాంకాల తో సహా రేపటి సంచికలో!



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**రామారెడ్డి జనవరి 10 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోనిరెడ్డి పేట గ్రామంలో శుక్రవారం మామిడాల సుభాష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రగోతం రెడ్డి. గ్రామ అధ్యక్షులు నాయిని నర్సింలు, ఉపాధ్యక్షులు, ఎండి ఇర్షాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ కుమ్మర శంకర్,విట్టల్ నాయక్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఏవోకు ఘన సన్మానం



**నాగిరెడ్డి పేట్,జనవరి 10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలో వ్యవసాయ అధికారిగా పనిచేసి బదిలీపై నిజామాబాదు వెళ్లిన విజయ్ శేఖర్ కు శుక్రవారం నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారిగా విజయ్ శేఖర్ గత 7 సంవత్సరాలుగా మండలంలో పని చేస్తూ మండంలోని రైతులకు యెనలేని సేవలందించారని వారు కొనియాడారు . మండలంలో తన వృత్తిని నిష్టపక్షపాతంగా తన వృత్తి దైవంగా భావించి సేవలందించారని వారు కొనియాడారు. బదిలీపై వెళ్లిన వ్యవసాయ అధికారి విజయ్ శేఖర్ తో పాటు ఏఈవో నిఖితలను మండల నాయకులు రైతులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల్తుమ్మెద సొసైటీ అధ్యక్షులు నర్సింలు,మండల కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణ,రాజిరెడ్డి ఆయా గ్రామాల రైతులు,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత..



**నాగిరెడ్డి పేట్,జనవరి 10(ప్రజాజ్యోతి):** మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన భూమ లక్ష్మా గౌడ్ కు 16వేల 500, మహేందర్ కు 20 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడంతో మంజూరైన చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట రాంరెడ్డి బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిటి గంగారెడ్డి,నాయకులు సంజీవులు దేవాకుమార్,రవిగౌడ్,సంగయ్య పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ పరిశీలన



**రామారెడ్డి జనవరి 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ జ్యోతి శుక్రవారం సెంటర్ లను పరిశీలించారు. సెంటర్లలో పిల్లల శాతాన్ని మెరుగుపరచాలని అదేవిధంగా గర్భిణి బాలింతలకు సరైన సమయానికి ఆహారాన్ని అందించాలని అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందజేయాలని పిల్లలకు సరైన సమయానికి పౌష్టికాహారం అందించాలని పలు సూచనలు చేశారు. తదనంతరం ఆయా సెంటర్ లలో రికార్డులను పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో టీచర్లు, హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# కాలకృత్యాలు వెళ్లి మహిళా మృతి



**నాగిరెడ్డి పేట్, జనవరి 10(ప్రజాజ్యోతి)** :కాలకృత్యాలు తీర్చుకోవడాని వెళ్లి మహిళా మృతి చెందిన సంఘటన మండలంలోని తాండూర్ గ్రామంలో చోటుచేసుకుం ది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ గ్రామానికి చెందిన చాకలి జము న(45) గురువారం రాత్రి కాలకృత్యాలు తీర్చు కోవడాని వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో ప్రమాదవస్తు కాలు జారీ బండపైన పడడంతో తలకు తీవ్రమైన గాయమై మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. శుక్రవారం మృతురాలి కుమారుడు చాకలి రాజు ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.